పెన్ పవర్
ప్రకాశం



# గిద్దలూరు నియోజకవర్గంలో చుక్కాని లేని నావగా వైఎస్సార్సీపీ

# ఆగిపోయిన ఫ్యాన్ స్విచ్

**వైకాపా నాయకుడు లేక దిక్కుతోచని కార్యకర్తలు?**
**2024 అభ్యర్థుల మార్పే కొంప ముంచింది!!**
**ఆందోళనలో కార్యకర్తలు!!**
**ఇప్పటికైనా గిద్దలూరు నియోజకవర్గంపై వైఎస్సార్సీపీ అధిష్టాన దృష్టి సారించేనా ??**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 2**

గిద్దలూరు నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఓటమిని చవిచుసిన తర్వాత ఫ్యాన్ స్విచ్ ఆగిపోయి ఫ్యాన్ వీయటం లేదు . ద్వితీయ శ్రేణి నాయకులు కనుమరుగయ్యారు దీంతో కార్యకర్తలు ఉక్క పోతతో అలమటించిపోతున్నారు 2019 ఎన్నికల్లో 82 వేల మెజార్టీతో విజయఢంకా మోగించి రాష్ట్రంలో రెండవస్థానంలో నిలిచి విస్తృతంగా వీచిన ఫ్యాన్ గాలి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైనతరువాత ఒక్కసారిగా ఫ్యాన్ స్విచ్ బటన్ ఆగిపోయింది. దీంతో ఫ్యాన్ పూర్తిగా ఆగి ఉక్కపోత ఎక్కువైంది. తిరిగి ఫ్యాన్ స్విచ్ వేసి ఫ్యాన్ ను త్రిప్పి గాలివీయించూడామన్న నాయకుడే కరువయ్యారు. ఓటమి తరువాత ప్రధాన నాయుడితో పాటు, ద్వితీయ శ్రేణి నాయకులు సైతం కనుమరుగయ్యారు. కార్యకర్తలకు మే మున్నా మన్నభరోసా ఇచ్చేవారే లేక వైకాపా కార్యకర్తలు బిక్క మొహం వేసుకొని నాయకుని కోసం వేచిచూస్తున్నారు .ప్రస్తుతానికి వైకాపా చుక్కాని లేని నావలా తయారైంది. కార్యకర్తలను నడి సముద్రంలో వదిలినట్లైంది .ఎస్సార్సీ సిపి కార్యకర్తలను ఎన్నికల్లో వాడుకుని వదిలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ముందు వైకాపా అభ్యర్థులను మార్చటమే వైకాపా నావ మునిగి పోయిందని ఆపార్టీ వారే గుసగుసలు ఆడుతున్నారు. వైకాపా అధిష్టానం చేసిన పెద్ద తప్పుని , దెంతో లోకల్ , నాన్ లోకల్ అనే నినాధ ఉద్భవించిందని ,ఈ నినాదం బాగా ప్రజల్లోకి చొచ్చుకు పోయిందని, ఈ నేపథ్యంలో ప్రత్యర్థులు కూడా లోకల్, నాన్ లోకల్ నినాదం చక్కగావినియోగించుకున్నారని అంటున్నారు. గత ఎన్నికల ముందు గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి తమకంటే తమకు కావాలని పోటీపడిన నాయకులు కూడా నేడు కనుమరుగవ్వడంతో వైసీపీ కి ఈ దీనస్థితిఏర్పడిందని వైసిపి అభిమానులు అంటున్నారు. మా పరిస్థితి ఏంటి ఓటమిని చవిచూసిన వైసిపి గిద్దలూరు నియోజకవర్గంలో ఇప్పుడు సరైన ఇన్చార్జి లేక కార్యకర్తలుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైసిపి ఇన్చార్జిగా ఉన్న కుందూరు నాగార్జున రెడ్డి గిద్దలూరుకు రాకపోవడంతో వైసిపి అధిష్టానం నిర్ణయించే పలు పార్టీ కార్యక్రమాలను జరగకపోవడంతో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులు తీవ్ర ఆందోళనలో పరిస్థితుల్లో ఉన్నారు. వైకాపా నాయకులు లేకపోవటం తో తెగుదేశం పార్టీ వైపు కార్యకర్తలు మొగ్గుచూపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ అనే పథకాల ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారు. కూటమి ప్రభుత్వం పథకాలను ప్రజలకు సక్రమంగా అందుతుండటంతో ప్రజలు కూడా తేదపా ఆశక్తిగచూస్తున్నారు . కాకుండా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల నిత్యం ప్రజలతో మమేకమై , ప్రజల కష్టాలను ఎప్పటి కప్పుడు తెలుసుకొని వాటి పరిస్కారానికి తీవ్రమైన కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏదోఒకగాంలో పర్యటిస్తూ ప్రజలకు ,కార్యకర్తలకు నేనున్నాననే భరోస్సా ఇస్తున్నారు.కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిని, నియోజకవర్గంలో ప్రజాదర్బార్లు నివహించి సమస్యలను తెలుసుకొని పరిస్కారం చేస్తూనే, మరో ప్రక్క గ్రామాల్లో అభివృద్ధి కీ బాటలు వేస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అని మండలాలు, అన్ని పంచాయతీ లను కైవసం చేసుకునేందు ఇప్పటినుచే పునాదులు వేసుకుంటూ ముందుకు సాగుతూ పావులు కదుపుతున్నారు. కానీ వైకాపా మాత్రం నిస్తేజంగా ఉండిపోయింది స్థానిక ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దొరకని పరిస్థితులు నియోజకవర్గంలో ఏర్పడుతున్నాయి. రానున్న రోజుల్లో ఇదేవిధంగా వైసీపీ పార్టీ కార్యక్రమాలు గిద్దలూరు నియోజకవర్గంలో జరక్కుండా ఉంటే ఫ్యాను కనుమరుగయ్యే అవకాశాలు మెండుగానే ఉన్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వైసీపీ అభిమానులు , నాయకులు, కార్యకర్తలు గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు కావాలని అధిష్టానంతో, కొందరు బడా నాయకులతో గట్టిమంతనాలే జరుపుతున్నట్లు తెలుస్తుంది. అధిష్టానం త్వరిత నిర్ణయం తీసుకోకుంటే గిద్దలూరు నియోజకవర్గంలో ఫ్యాన్ స్విచ్ ఆన్ చేసే నాయకుడు లేక ఉన్న కార్యకర్తలు మరియు నాయకులు పార్టీలు మారే అవకాశాలు మెండుగానే ఉన్నాయి. రానున్న రోజుల్లో వైకాపా ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏముంది.

# త్రాగునీటి సమస్యకు చెక్

**జలజీవన్ మిషన్ కింద ప్రత్యేక నిధులు**
**తాగునీటికి రూ.36.55 కోట్లు మంజూరు**
**సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు**
**ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేస్తాం**
**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 02**

పర్చూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. జల జీవన్ మిషన్ పథకం కింద పర్చూరు నియోజకవర్గంలోని 81 పనులకు గాను 36.55 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో రక్షిత తాగునీటి సరఫరా, ఆర్వో ప్లాంట్ల నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు తదితర పనులకు ఈ నిధులతో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. సిఎం చంద్రబాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి న 8 నెలల్లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శద్ధతో గ్రామాలలో దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. చిన్నగంజాం మండలానికి 27 వర్కులు 8.19 కోట్లు, మార్టూరు మండలానికి నాలుగు వర్కులు 2.30 కోట్లు, ఇంకొల్లు మండలానికి 15 వర్కులకు 4.21 కోట్లు, కారంచేడు మండలానికి 16 వర్కులకు గాను 9.68 కోట్లు, పర్చూరు మండలానికి 13 వర్కులకు గాను 7. 34 కోట్లు, యద్దనపూడి మండలానికి 6 వర్కులకు గాను 4.84 కోట్లు మంజూర అయినట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో త్రాగునీటి ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచినా పేదలకు మంచినీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యా చింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జలజీవన్ మిషన్ జీవం లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ లక్ష్యాలు అధిగమించి ప్రజలకు సురక్షిత నీరు అందించనున్నట్లు తెలిపారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాలలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు.

# ప్రతి గిరిజన కాలనీలో సామాజిక భవననిర్మాణన్ని చేపట్టాలి



**లింగసముద్రం పేన్ పవర్ మార్చి 2:**

ప్రతి గిరిజన కాలనీకి సామాజిక భవనాన్ని నిర్మించాలి సామాజికవేత్త మాలకొండరెడ్డి నిరుపేదలు జీవించే గిరిజన కాలనీలకు సామాజిక భవనాన్ని నిర్మించి కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ముడిగండ్ల మాలకొండ రెడ్డి జిల్లా కలెక్టర్ ను ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యంగా సమాజానికి దూరంగా అభివృద్ధికి దూరంగా నివసిస్తున్న నిరుపేద గిరిజనులను జిల్లా ఐటీడీఏ ప్రాజెక్టు నూతన పిఓ జిల్లా కలెక్టర్ గిరిజన కాలనీ సందర్శించి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని కోరినారు ముఖ్యంగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీ నిధులతో ప్రతి గిరిజన కాలనీలో సామాజిక భవనాన్ని నిర్మించి వారిని సాంఘికంగా సామాజికంగా సాంస్కృతిక అభివృద్ధి చెందటానికి ఈ సామాజిక భవనాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. దానికి నెల్లూరు ఎంపీ గట్టిగా కృషి చేయాలని కోరినారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా గిరిజన ప్రతినిధులను గిరిజన ప్రజానీకాన్ని గిరిజన సంక్షేమ పథకాలు పై అవగాహన పెంపొందించి వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

# చిరుత పులి మృతి కేసులో ముద్దాయిల అరెస్ట్

**ఆర్ సి ఇన్చార్జ్ ఎర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 2**

నల్లమల్ల అటవీ రేంజ్ పరిధిలోని కొలుకొల సెక్షన్ బీటు సమీపంలో గల వరదరాజుల స్వామి గుడి ప్రదేశంలో, గతనెల 15వ తేదీన అడవి జంతువుల కోసం ఉచ్చు వేసి చిరుత పులి మృతికి కారణమైన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు అటవి శాఖ రేంజ్ అధికారి తెలిపారు .ఫిబ్రవరి 16వ తేదీ ఉదయం అటవి శాఖ అధికారులకు చిరుత పులి సమాచారం వచ్చిందని డిప్యూటీ డైరెక్టర్, మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ మార్కాపురం వారి ఆదేశాల మేరకు ఉచ్చులు వేసిన ప్రదేశానికి వెళ్లి చూడగా చిరుత పులి ఉచ్చులు చిక్కి ఉందని, చిరుత పులిని రక్షించేందుకు అటవి శాఖ అధికారులు అన్ని ప్రయత్నాలు చేశారని తెలిపారు.. అయితే వైద్యులు రాకముందే చిరుత పులి సాయంత్రం 4:00 సమయంలో మృతి చెందిందని, దీంతోఅటవిశాఖ కు చెందిన డాగ్ స్క్వాడ్ నో పిలిపించి నిందితులకోసం గాలించామని అన్నారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో దర్యాప్ చేసి అక్కడ ఉన్న సీసీ కెమెరాలను సైతం పరిశీలించినట్టు తెలిపారు .ఈ నేపథ్యంలో కొలుకుల గ్రామానికి చెందిన దొంతారామయ్య,దొంతామల్లయ్యలను అరెస్ట్ చేసి విచారించగా, జరిగిన వాస్తవాన్ని ఒప్పుకున్నారని వివరించారు. వారి వద్దనుండి కణితికొమ్ములు మూడు,చుక్కల దుప్పికొమ్ములు రెండు, కత్తి రెండు సెల్ ఫోన్లు ,బైకులు స్వాధీనం చేసుకున్నారు.వారిపై వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ సెక్షన్ 1972 సెక్షన్ 29 ,మరియు ఏపీ అట విశాఖ చట్టం 20, బయోడైవర్సిటీ యాక్ట్ సెక్షన్ 7 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. చిరుత పులి కేసును త్వరగా దర్యాప్తు నిర్వహించి ముద్దాయిలను అరెస్ట్ చేసిన విషయంలో డిప్యూటీ డైరెక్టర్ సందీప్ కృపాకర్ అటవిశాఖ అధికారి ఎస్ వి సుబ్బారావు డిఆర్వోలు రామ్మోహన్ రావు, టి జె ఫిలిప్, ఎఫ్ ఎస్ ఓలు పి కరీముల్లా, డి సక్రు నాయక్ ఎఫ్ బి లు షేక్ ఖాజా మోహిద్దీన్ టి. నాగేశ్వరరావు ఇతర అటవి ఇబ్బందిని అభినందించారు.



# దొనకొండ పారిశ్రామిక కారిడార్ కి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం

## సిపియం నాయకులు తాండవ రంగారావు

## దొనకొండ బస్టాండు సెంటర్‌లో సిపియం నిరసన







**దొనకొండ మార్చి 02 పెన్ పవర్**

మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు పరిచేందుకు రాష్ట్ర బడ్జెట్లో దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి, వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవడంతో వెనుకబడిన ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయటమే అవుతుందని ఆయన ఆరోపించారు. 2014లో తెలుగుదేశం , 2019లో వైసీపీ పార్టీలు అధికారంలోకి వచ్చి దొనకొండని పారిశ్రామిక ప్రాంతంగా మార్చడం ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పడం మాటలకే పరిమితం అవుతున్నారు తప్ప ఏ ఒక్కరు కూడా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం లేదని అని అన్నారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతం వెనుకబడి ఉందని ఇక్కడ చదువుకున్న యువతీ యువకులు కార్మికులకు ఉపాధి దొరకక నిత్యం వలసలతో మగ్గిపోతున్నారు అని తెలిపారు. పారిశ్రామిక కేంద్రానికి నిధులు ఇస్తారని, ప్రభుత్వమే పరిశ్రమలు స్థాపిస్తారని , మౌళిక సదుపాయాలు కల్పిస్తారని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలింది అని తెలిపారు. గత ఎన్నికలలో వెలుగొండ ప్రాజెక్టు, దొనకొండ పారిశ్రామిక కేంద్రం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నిధులు కేటాయించకుండా ఎలా అభివృద్ధి చేస్తారని ఈ ప్రాంతం ఎట్లా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ పారిశ్రామిక కేంద్రం కోసం ఆందోళన పోరాటాలు చేస్తుందని ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఈ ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయొచ్చని ఈ బడ్జెట్ లో 2000 కోట్లు కేటాయించి , పూర్తి చేసి మొదటి టన్నెల్ నుంచి సాగునీరు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లా అంతా సాగునీరు, తాగునీరు ప్రజలకు ఉపయోగముంటుందని అటువంటి ప్రాజెక్టు కి కూడా 359 కోట్లే ఇవ్వటం అన్యాయమని ఇలా అయితే ఇంకా పది సంవత్సరాలు అయినా వెలుగొండ ప్రాజెక్టు నీరు ప్రజలకు అందనదని అన్నారు. మాయ మాటలతో తెలుగుదేశం, వైసిపి పార్టీలు ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వెనుకుబడిన ప్రకాశం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి వెలిగొండ ప్రాజెక్టుని, దొనకొండ పారిశ్రామిక కారిడార్ ని పూర్తి చేయడమే లక్ష్యంగా సిపిఎం పోరాడుతుందని ఆయన తెలిపారు. సిపిఎం కార్యకర్తలు వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి బడ్జెట్లో నిధులు ఇవ్వకపోవడం అన్యాయమని, దొనకొండ మండలం అభివృద్ధి చేయాలని , రైతులకు వెలుగొండ నుంచి సాగునీరు తాగునీరు ఇవ్వాలని, ప్రజలందరికీ ఉపాధి కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సిపిఎం శాఖ కార్యదర్శులు కర్ణ హనుమయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, కార్యకర్తలు ఎర్రగుంట్ల ప్రభాకర్, కర్ణ కృష్ణ, మాలపోలు అంజిబాబు, ఐలూరి రమణయ్య, నరసింహులు, ఐలూరు అల్లూరయ్య, వెంకటయ్య, బాలకోటయ్య, ఇప్పర్ల వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల నాతన్, కోలా కిరణ్ కుమార్, వైజాగ్, వెంకటేశ్వర్లు, కర్ణ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో కోనేరు ఆధునీకరణ పనులను పరిశీలించిన గునుపూడి భాస్కర్



**పొదిలి, పెన్ పవర్ మార్చి 2**

పొదిలి నిర్మామహేశ్వర స్వామి ఆలయానికి అనుసంధానంగా ఉన్న కోనేరులో తెప్పోత్సవం నిర్వహించేందుకు జరుగుతున్న ఆధునీకరణ పనులను ఆదివారం నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి భాస్కర్ పరిశీలించారు అలాగే ఆయా పనులకు సంబంధించి అవసరమైన సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, నాయకులు సామి రాజా, చేపూరి నాగరాజు, ఆకు పా టి లక్ష్మణ, కాటూరి హనుమంతరావు, వెల్డింగ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా బెల్లంకొండ విజయలక్ష్మి పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 2**

పొదిలిలో ఆదివారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత్రి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని విశ్వనాథపురం లోని బెల్లంకొండ నగర్ లో గల విజయలక్ష్మి స్వగృహంలో జన్మదిన వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక వీరిశెట్టి విద్యాసంస్థకు చెందిన కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, నిర్వాహకులు కృష్ణంరాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు విజయలక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కరీముల్లా బేగ్‌ను అభినందించిన ఎస్ పి దామోదర్

**పొదిలి, పెన్ పవర్ మార్చి 2**

హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ ను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు ఆదివారం నాడు పొదిలిలో ఆధునికరించిన పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని ఎస్ పి దామోదర్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కరీముల్లా బేగ్ సమాజానికి చేస్తున్న సేవలు గురించి ఒంగోలు స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ కి వివరించారు వారి ద్వారా కరిముల్లా బేగ్ సమా సమాజాభివృద్ధి కి చేస్తున్న సేవల ను తెలుసు కున్న ఎస్పి దామోదర్ ఆయనను అభినందించారు సమాజానికి మీలాంటి వారి సేవలు ఎంతైనా అవసరమని ఎస్ పి దామోదర్ కొనియాడారు అలాగే పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆధునీకరణలో సహకారం అందించినందుకు కరిముల్లా బేగ్ ను జ్ఞాపిక తో సత్కరించారు.



# ఐక్య ఉద్యమాలతో హక్కులు సాధన

## - ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సన్నాహక సమావేశం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి02**

ముస్లిం హక్కుల సాధనం కోసం, సమస్యల పరిష్కారానికి నగరంలోని ముస్లింలు అందరూ ఒకే తాటిమీదకు వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని అందుకు ముస్లింలు విడివిడిగా కాకుండా ఐక్యం అవ్వాలని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు అవసరం ఉందని సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్ అన్నారు. సయ్యద్ సర్దార్ అధ్యక్షతన ఒంగోలు బండ్లమిట్టలో ముస్లిం ప్రజాసంఘాలు,ముస్లిం పెద్దలతో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సన్నాహక సమావేశం స్థానిక బండ్లమిట్టలో ఆదివారం జరిగినది. ఒంగోలు నగరంలోని ముస్లిం సంఘాలు హక్కుల కోసం పనిచేస్తున్నప్పటికీ అందరూ కలిసి ఐక్య ఉద్యమాల ద్వారానే ముస్లిం హక్కుల సాధన జరుగుతుందని, ఒంగోలు నగరం లో సుదీర్ఘ కాలంగా ఉన్న ముస్లిం శ్మశానవాటిక, షాదీఖానా నిర్వహణ, ఉర్దూ స్కూల్ ఏర్పాటు లాంటి సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం అలాగే ముస్లింలకు న్యాయంగా అందాల్సిన సంక్షేమం కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం, హక్కుల సాధనకోసమే ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు లో ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.ఒంగోలు నగరం లోని యాభై మునిసిపల్ డివిజన్లలో ఉన్న ముస్లింలందరినీ చైతన్య పరచి అందరినీ కలుపుకుని త్వరలోనే ఏర్పాటు చేయబోయే ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కోసం సన్నాహకంగా ఒక స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది తెలిపారు. స్టీరింగ్ కమిటీ కి సమన్వయకర్తగా పఠాన్ కరిముల్లా ఖాన్, ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, ఎండి రఫీ అహ్మద్,షేక్ అబ్దుల్ రవూఫ్, మహమ్మద్ రఫీ, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ కరిముల్లా, ఎం ఏ సాలార్, సయ్యద్ ఇలియాజ్ స్టీరింగ్ ఎంపికైనారు. గౌరవ సలహా దారులుగా సయ్యద్ సర్దార్, షేక్ కరిముల్లా, షేక్ మహబూబ్ లు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్,షేక్ కరీం,షేక్ ఖాదర్ వలి,సయ్యద్ సలీం, షేక్ గౌస్ బాషా,షేక్ ఫయాజ్, సయ్యద్ సమద్, పఠాన్ గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఏస్ ఏస్ వార్షికోత్సవ సన్నాహక సమావేశం

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 2**

గిద్దలూరు పట్టణము రామకృష్ణ మఠము లో ఆర్ ఎస్ ఎస్ వార్షికోత్సవ సన్నాహక సమావేశం ఆర్ ఎస్ ఎస్ గిద్దలూరు సంపర్క రామకృష్ణ పాల్గొని ఈ నెల 16 తేదీన జరుగు వార్షికోత్సవ సమావేశముకు హిందూ బందువులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని అందుకు కార్య కంద సభ్యులు కృషి చేయాలని కోరారు . ఈ సమావేశం లో గిద్దలూరు కార్య కంద కార్యనిర్వాహక శివమల్ల రెడ్డి ,ప్రకాశము జిల్లా సమరాత ఫౌండేషన్ కన్వీనర్ ఏనుగుల పద్మావతి,ఆనంద్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,బీజేపీ జిల్లా ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాధుల్ల,సంజయ్,మరియు సంఘ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి కార్య కండ సభ్యుడు ఈ వార్షికోత్సవం విజయవంతం అవడంతో ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్య క్రమం విజయ వంతం చేయడం ప్రతి హిందూ బాధ్యతగా భావించాలి అని సూచించారు.



# నేర రహిత సమాజ స్థాపన ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి

## జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దామోదర్



**పొదిలి, పెన్ పవర్ మార్చి 2**

నేర రహిత సమాజ స్థాపన ధ్యేయంగా పోలీసు వర్గాలు పనిచేయాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ చెప్పారు ఆదివారం నాడు పొదిలిలో ఆధునీకరించిన సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ వృత్తిలో నైపుణ్యత, విధుల్లో నిబద్ధత ద్వారా ప్రజా మన్ననలు పొందే విధంగా పోలీసులు విధి నిర్వహణ చేయాలని సూచించారు అలాగే నేర రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తున్న పోలీసు వర్గాలకు ప్రజలు కూడా అన్ని విధాల సహకరించాలని ఆయన కోరారు అప్పుడే సమాజం ఆశించిన మేరకు అభివృద్ధి చెందుతుందని ఎస్ పి దామోదర్ అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో దర్శి డివైస్ పి లక్ష్మీనారాయణ, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, ఒంగోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి పోలీసు ఎస్సై పి వేమన తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్ పి దామోదర్ ను కలసిన బిజెపి నాయకులు

**పొదిలి, పెన్ పవర్ మార్చి 2**


జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ను ఆదివారం నాడు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు పొదిలిలో ఆధునికరించిన పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ఎస్పి దామోదర్ పొదిలికి విచ్చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసి కొద్దిసేపు మాట్లాడారు ఎస్పీని కలిసిన వారిలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్ తదితరులు ఉన్నారు.



# బి.ఆర్. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## - సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులతో రాష్ట్ర మంత్రి డా.స్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 02**

పేదరికాన్ని ఎదిరించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ ఉన్నత స్థితిలో నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేలా పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులతో ఆదివారం తూర్పునాయుడుపాలెంలోని తన స్వగృహం నుంచి మంత్రి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్. లక్ష్మానాయక్ మాట్లాడుతూ ఆయా హాస్టళ్లలోని విద్యార్థుల వివరాలను, పరీక్షలకు వారిని సన్నద్ధం చేస్తున్న తీరును వివరించారు. జిల్లాలోని 61 ప్రీమెట్రిక్, 20 పోస్టు మెట్రిక్ హాస్టళ్ళలో 7274 మంది విద్యార్థులు ఉంటున్నట్లు తెలిపారు. వీరిలో 911 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారని, 505 మంది ఇంటర్ మొదటి సంవత్సరం, 411 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులతో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఈ విధంగా ముఖాముఖి నిర్వహించడంపై మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ విద్యతోనే మెరుగైన భవిష్యత్తు సాధ్యమని అన్నారు. అందుకే విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హాస్టళ్ళ మరమ్మ తులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లను మంజూరు చేసిందని, ప్రకాశం జిల్లాకు 13 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అంబేద్కర్ విగ్రహాన్ని పెడతామన్నారు. వీటితోపాటు ఒంగోలులోని సంతపేటలో రూ.6.50 కోట్లతో బాలికల హాస్టల్ , సంతనూతలపాడులో రూ.2 కోట్లతో బాలుర హాస్టల్, చీమకుర్తిలో రూ.2 కోట్లతో బాలికల హాస్టల్, ఒంగోలులోని సక్కుబాయమ్మ ప్రభుత్వ కాలేజీలో రూ.5.50 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. సక్కుబాయమ్మ కాలేజీ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అప్పటివరకు పరివర్తన భవనములో వారికి ఆశ్రయం కల్పించడానికి 60 లక్షల రూపాయలతో మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి ఉత్తమ విద్య, నాణ్యమైన భోజనము పెట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని ఉత్తమ మార్కులతో అందరూ ఉత్తీర్ణులు కావాలని మంత్రి సూచించారు. అందుకే విద్యార్థులలో ధైర్యం నింపేలా నేరుగా తానే మాట్లాడుతున్నట్లు చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ప్రతిభ చాటాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆశయం అని మంత్రి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ - ఇన్ - వన్ గైడ్లు ఇచ్చామని, పదవ తరగతితో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం అవసరమైన చోట ట్యూటర్లను కూడా పెట్టామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బి.పి.టి. బియ్యంతో భోజనం పెడతామని, అన్ని హాస్టళ్లలో మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్స్ పెడతామని, సకాలంలో ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, టవల్స్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. హాస్టళ్లలో ఉంటున్న పేద విద్యార్థులకు ప్రభుత్వమే గార్డియన్ అని మంత్రి చెప్పారు. వారి రక్షణకు, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హాస్టళ్లలో ఈ విధమైన చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల మిస్సింగ్ కేసులను త్వరగా ఛేదించామన్నారు.

వెల్ఫేర్ ఆఫీసర్లు , వార్డెన్లు కూడా ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి ఆదేశించారు. లోగ్రేడులో ఉన్న విద్యార్థులు కూడా మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చూడాలని, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం ఉన్నందున ప్రతి నిమిషాన్నీ సద్వినియోగం చేసుకుని ఆత్మవిశ్వాసంతో సన్నద్ధమయ్యేలా చేయాలని సూచించారు. స్టడీ అవర్స్ పై మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతిభగల విద్యార్థులతో గురుకుల కాలేజీలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేయించాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. సింగరాయకొండ గురుకుల కాలేజీలో డిగ్రీ కోర్సులు కూడా ప్రవేశపెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. కేవలం చదువే కాకుండా విద్యార్థులకు అవసరమైన వినోదం కోసం రిక్రియేషన్ సౌలభ్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని వివిధ హాస్టళ్లలో జరుగుతున్న మరమ్మతు పనులను కూడా ఈ ఆన్లైన్ లోనే మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఏ.పీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబుకు ఈ పనులకు సంబంధించి మంత్రి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ జూమ్ మీటింగులో జిల్లాలోని అందరు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ.లు తమ పరిధిలోని హాస్టళ్ళ నుంచి పాల్గొన్నారు.

# ఉపవాస దీక్షపరులతో కళకళలాడుతున్న మసీదులు

**ఆదివారం తో ముగిసిన తొలి ఉపవాసం**

**ఉపవాసా దీక్షలో పాల్గొన్న పెద్దలు, యువకుల తో పాటు చిన్నారులు, మహిళలు**

**ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లిం సోదరులు**





**కొమరోలు పెన్ పవర్ మార్చి 2**

రంజాన్ మాసపు ఉపవాస దీక్షా పరులతో మండలంలోని మసీదులు కళకళలాడుతున్నాయి. రంజాన్ మాసపు నెలవంక శనివారం సాయంత్రం కనిపించింది. దీనితో ఆదివారం నుంచి ముస్లిం సోదరులు, మహిళలు ఉపవాసా దీక్షలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం తో తొలిరోజు ఉపవాసా దీక్ష ముగిసింది. ఇఫ్తార్ లో (ఉపవాసం ముగించే సమయం) పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రం ఆరున్నర గంటలకు ముస్లిం సోదరులు పెద్దలు, పిల్లలు వృద్దులు తరలిరావడంతో మసీదులు ఉపవాస దీక్షపరులతో నిండి కళకళలాడాయి. రంజాన్ మాసంలో తొలిరోజు కొమరోలు జామియా మసీదు మత పెద్దల ఆధ్వర్యంలో కొమరోలు లోని మూడు మసీదుల పరిధిలోగల ఉపవాస దీక్షాపరులకు, మగరీబ్ నమాజ్ హాజరైన ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందు జామియా మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు తరలిరావడంతో ఇఫ్తార్ విందు రాత్రి 8 గంటల వరకు కొనసాగింది.

# పేద విద్యార్థినికి సైకిల్ వితరణ



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి02**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ దినం సందర్భంగా స్థానిక బిలాల్ నగర్ లోని ఇక్రా ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చిట్టిబాబు చేతుల మీదుగా పేద విద్యార్థినికి సైకిల్ వితరణ చేశారు. కలాం ప్రకాశం క్లబ్ గత పది సంవత్సరాలుగా ఇక్రా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారితో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ షాకీర్ ను అభినందించారు.

# వైభవముగా శ్రీనారాయణస్వామి పల్లకి సేవ

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 2**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు మరియు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో వైభవంగా శ్రీ నారాయణ స్వామి ఆలయంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు తొలుత ఆలయంలో మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకాలతో పూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణతో పల్లకిలో కొలువు దీర్చి మేళ తాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరోగింపుతో ప్రదక్షిణలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో నల్లమడుగుల ఉప సర్పంచ్ ముడియాల నారాయణరెడ్డి ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తాటిచెర్ల మోటు హై స్కూలు లో టెన్త్ విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించిన డీఈఓ కిరణ్ కుమార్

**ఒంగోలు నుంచి గిద్దలూరు కు వెళ్తూ మార్గమధ్యంలోని తాటిచెర్ల మోటు లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించిన డీఈఓ డిప్యూటీ డిఇఓ.**

**స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రశ్నించి సంపూర్తి వ్యక్తం చేసిన విద్యాధికారులు.**

**పబ్లిక్ పరీక్షలు సంతృప్తికరంగా వ్రాసి మంచి మార్కులు సాధించాలని హితవు.**





**కొమరోలు పెన్ పవర్ మార్చి 2**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆదివారం నిర్వహిస్తున్న 10వ తరగతి స్టడీ అవర్స్ క్లాసులను జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ ,మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి సామ్యూల్ జాన్ ఆకస్మికంగా సందర్శించారు. గిద్దలూరులో జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారి జింక వెంకటేశ్వర్లు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న విద్యాశాఖాధికారులు కిరణ్ కుమార్, సామ్యూల్ జాన్ మార్గమధ్యంలో ఉన్న తాటిచెర్ల మోటు లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో సందర్శించారు. ఆ సందర్భంగా ఆ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తెలుగు సబ్జెక్టులో స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. డి ఈ ఓ కిరణ్ కుమార్ 10వ తరగతి విద్యార్థులను తెలుగు ,తదితర సబ్జెక్టులలో పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రామకృష్ణకు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎలాంటి మానసిక ఒత్తిడిలకు లోను కాకుండా, ప్రశాంత వాతావరణంలో, నిర్భయంగా ,సంతృప్తికరంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందువల్ల విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి శామ్యూల్ జాన్ తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించే ముందస్తు సమాచారం లేకపోవడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, తదితర ఉపాధ్యాయులు, సిఆర్పి ఆంజనేయులు హాజరు కాలేకపోయినట్లుగా తెలిసింది. విద్యాశాఖ అధికారులు తాటిచెర్ల మోటు పాఠశాలను సందర్శించినట్లుగా సమాచారం అందుకొని సిఆర్పి ఆంజనేయులు పాఠశాలకు చేరుకున్నప్పటికీ అప్పటికే డీఈఓ డిప్యూటీ డీఈవో పాఠశాల సందర్శన ముగించుకొని గిద్దలూరు వెళ్ళినట్లుగా ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రామకృష్ణ ద్వారా తెలుసుకున్నారు.

# పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 2**

గిద్దలూరు పట్టణం, నరవ రోడ్డులోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి జింకా వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిధిగా శ్రీ ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని వారి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం.

**బడ్జెట్ ప్రతులు దహనం చేసిన సిపిఎం నాయకులు.**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 2**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిర్వాసితులను ఆదుకునేందుకు రాష్ట్ర బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని సిపిఎం నాయకులు టి ఆవులయ్య ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు 2000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి ఉంటే నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ పూర్తయ్యేదని వెలుగొండ ప్రాజెక్టులోకి నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల కల్లా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టు వెలుగొండ ప్రాజెక్ట్ అన్నారు. ప్రకాశం జిల్లా అత్యంత వెనుక బండి జిల్లా అని జిల్లా అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించకపోవడం మన జిల్లాలో ఉన్న శాసనసభ సభ్యులు ప్రభుత్వాన్ని అడగకపోవడంతో ప్రకాశం జిల్లాలో ఉన్న ప్రజానీకాన్ని అవమానించినట్టే నన్నారు. వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం జిల్లా అని అభివృద్ధి చేసేందుకు వెలుగొండ ప్రాజెక్టు ఎంతో కీలకమైందని తాగునీరు , సాగునీరుకు ఈ ప్రాజెక్టు చాలా ప్రాధాన్యత ఉందన్నారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు జే అల్లూరి స్వామి సిఐటియు నాయకులు పి శ్రీనివాసులు ఎస్ పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో నూతన సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్ పి దామోదర్









**పొదిలి, పెన్ పవర్ మార్చి 2**

పొదిలిలో ఆదివారం నాడు నూతనంగా నిర్మించిన పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ప్రారంభించారు గతంలో పురాతనమైన భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు ఆ భవనాన్ని మరమ్మత్తులతోపాటు ఆధునికంగా అన్ని హంగులతో సర్కిల్ కార్యాలయంగా మార్పు చేశారు సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్ పీ దామోదర్ కార్యాలయాన్ని అందంగా తీర్చిదిద్దిన పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్ ఐ వివేమనలను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం సర్కిల్ కార్యాలయ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన దాతలను ఎస్ పి దామోదర్ జ్ఞాపికలతో సత్కరించారు అంతకుముందు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ జిల్లా ఎస్పి దామోదర్, దర్శి డివైఎస్పీ బి లక్ష్మీనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వేమనలను శాలువలు, బొకేలతో సత్కరించి తన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్కిల్ కార్యాలయ ఏర్పాటుకు సహకరించిన దాతలు అనిల్ కుమార్ తో పాటు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు స్థానిక ప్రముఖ ఆర్.ఎం.పి వైద్యులు ఎర్రం వెంకటరెడ్డి, తెలుగుదేశం నాయకులు , ప్రముఖ కాంట్రాక్టర్ కామసాని రామిరెడ్డి, మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి, సీఐ రాఘవేంద్ర తోపాటు జిల్లాలోని పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ స్వామికి ప్రత్యేక పూ







**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 2**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామం లో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు మరియు శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో పూజా కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి వారి మూల విరాట్ ను వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పంచామృతాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి నివేదించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేసిన

### మల్లెబోయిన, ఆవుల





**పామూరు, పెన్ పవర్ మార్చి 02**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగల దిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, మల్లె బోయిన గురుబ్రహ్మం, ఆవుల రవణమ్మ లు అన్నారు. తెలుగుదేశం పార్టీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది టిడిపి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని వారన్నారు. ఈ క్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాలతో తిరగలిదిన్నెలోని టిడిపి సభ్యత్వం స్వీకరించిన పలువురు కి టిడిపి సభ్యత్వ కార్డులను మల్లెబోయిన వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 252 బూత్ ఇంచార్జ్ ఆవుల రవణమ్మ, పెద్ద శివయ్య, పాడే నాగమణి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న సివిఎన్ రీడింగ్ రూం.. క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు

### - ఎన్నికల అధికారి చిల్లర వెంకట సుబ్బారావు వెల్లడి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి02**

సివిఎన్ రీడింగ్ రూం, క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మార్చి 9న ఆదివారం స్థానిక సీవీఎన్ రీడింగ్ రూం, క్లబ్ పాలకమండలి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి చిల్లర వెంకట సుబ్బారావు తెలిపారు. ఆదివారం ఉదయం సివిఎన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిరచారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఎన్నికలలో రెండు ప్యానెల్స్ తరపున పోటీదారులు ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రకేసరి ప్యానెల్, మహాత్మాగాంధీ ప్యానెల్ తరపున పోటీదారులు ఉన్నారని వీరు కాకుండా స్వతంత్ర అభ్యర్ధులు ఉన్నారన్నారు. మొత్తం 29 మంది పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి, ఈసీ మెంబర్లను ఓటర్లు ఎన్నుకోవటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జీవితకాల సభ్యులతో కలిపి మొత్తం 970 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా క్లబ్ నుంచి జారీ చేసిన గుర్తింపు కార్డుతో పాటు ఆధార్ కార్డ్ తీసుకురావాలని అన్నారు. ఎన్నికల కోసం రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. షటిల్ కోర్టులో , క్యారమ్స్ కోర్టులో పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేశామని సుబ్బారావు తెలిపారు. ప్రతి ఓటరుకు బ్యాలెట్ పేపర్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఓటర్ ఈసీ మెంబర్లలో కేవలం 6 గురికి మాత్రమే ఓటు వేయాలని అంతకన్నా ఎక్కువమందికి ఓటు వేస్తే ఆ ఓటు చెల్లదని ఆయన పేర్కొన్నారు.
సివిఎన్ క్లబ్ బయట ఏర్పాటచేసే టెంట్లలో మాత్రమే ఓటర్లు, పోటీలో ఉన్న అభ్యర్ధులు ఉండాలన్నారు. కేవలం ఓటర్లను ఎన్నికల సమయంలో క్లబ్ లోపలికి అనుమతిస్తామన్నారు. విలేఖరుల సమావేశంలో ప్రిసైడింగ్ అధికారులు కనమాల రాఘవులు, వారణాసి శ్రీనివాస శాస్త్రి, అంగలకుర్తి ప్రసాద్, చిల్లర నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## డి జి పేట లో రామాలయ నూతన నిర్మాణమునకు శంకుస్థాపన

### ఘనముగా భూమి పూజ





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 2**

చంద్రశేఖరపురం మండలం దర్శి గుంట పేట గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయము నూతన నిర్మాణమునకు గ్రామస్తులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు పి రామమూర్తి శర్మ మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భూమి పూజను ఘనముగా నిర్వహించారు అనంతరం దాతలు గుమ్మా శ్రీనివాసులు లక్ష్మీదేవి సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీజీ పేట మాజీ ఎంపీటీసీ గోదాసు జయ రాములు వాడా లక్ష్మిరెడ్డి మితికేల ఆదినారాయణ రేగలగడ్డ పెద్ద నరసింహులు బత్తుల మాలకొండయ్య మాజీ సర్పంచ్ గోదాసు బాలసుబ్బమ్మ రేగలగడ్డ చిన్న నరసింహులు చెవుల శ్రీనివాసులు చెవుల తిరుపతయ్య కోయిలంపాటి రామరత్నం ఆచారి మితికేల వెంకట కొండయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన వైభవం - శ్రీ సత్య సాయి అవతారం ఆధ్యాత్మిక మహాసభ కరపత్ర ఆవిష్కరణ

**పామూరు, పెన్ పవర్, మార్చి 02.**

సనాతన వైభవం – శ్రీ సత్య సాయి అవతారం ఆధ్యాత్మిక మహాసభ ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపం నందు జరుగు సనాతన వైభవం శ్రీ సత్యసాయి అవతారం ఆధ్యాత్మిక మహాసభ కు సంబంధించిన కరపత్రాలను స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో పలువురు పట్టణ ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా ప్రకాశం జిల్లా సాయి భక్తులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆధ్యాత్మిక సేవలలో భాగంగా పామూరు పట్టణంలో ప్రముఖ ఉపన్యాసకులచే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ తిరుపతి పాండురంగ విఠలేశ్వర్ ఏ ఎస్పీ బాపట్ల, శ్రీ ఆదూరి హైమావతి జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ గొప్ప అవకాశంలో సాయి భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోట నరసింహారావు, సోమిశెట్టి మాల్యాద్రి, మెంటా నరసింహారావు, గుత్తి రాజా, గాదంశెట్టి గురు నారాయణ, గుత్తి రమణయ్య, షేగు కృష్ణయ్య, మంచి కంటి వెంకట సుబ్బారావు, కడియం పాటి గౌరీ శంకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు వినతి పత్రం అందజేత



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 2:**

చిలకలూరిపేట: అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని, అగ్రిగోల్డ్ ఆస్తులను పరిరక్షించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె మంత్రు నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలసి అసోసియేషన్ నాయకులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం 8 రాష్ట్రాలలోని 32 లక్షలమంది నుండి పలు స్కీముల పేరుతో ప్రత్యక్షంగా రూ. 6,380 కోట్లను డిపాజిట్ల రూపంలో సేకరించిందని వెల్లడించారు. మన రాష్ట్రంలో 19.52 లక్షలమంది నుండి 3,986 కోట్లను సమీకరించిందని వెల్లడించారు. ఒక్కొక్కరు వందల కోట్లు వ్యక్తిగత ఆస్తులుగా కుటుంబ సభ్యుల పేర, బినామీల పేరున పెద్దమొత్తాలను దాచుకుని కంపెనీ బోర్డు తిప్పేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్ధవంతమైన అధికారుల బృందంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం చేయాలని, బినామీ ఆస్తులను, కుటుంబ సభ్యుల పేర వున్న ఆస్తులను జప్తు చేయించాలని కోరారు. అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచెయ్యాలన్నారు. జప్తు చేసిన ఆస్తుల రక్షణ బాధ్యతను సి.ఐ.డి చీఫ్ పర్యవేక్షణలో మండల రెవెన్యూ, పోలీసు అధికారులకు అప్పగించి కాపాడాలని, యాజమాన్యం దోచుకున్న ఆస్తులను రికవరీ చేయించాలన్నారు. అగ్రిగోల్డు చెందిన భూముల వాస్తవ స్థితిని బట్టి చిన్న సేద్యపు కమతాలుగాను, ఇండ్ల స్థలాలకు పనికివచ్చే వాటిని చిన్న చిన్న ప్లాట్లుగాను వేసి బయటి కొనుగోలుదారులకు బహిరంగ వేలం ద్వారా విక్రయించాలన్నారు. అత్యవసర వైద్యం, విద్య, బిడ్డల పెళ్ళిళ్ళు లాంటి అవసరాలు ఉన్నవారికి, లక్షలోపు డిపాజిట్ చేసిన చిన్న పొదుపుదారులకు తక్షణ చెల్లింపులకు తగిన ఏర్పాట్లుచేసి మరో డిపాజిట్టారుడు బలికాకుండా అదుకోవాలని కోరారు. ఈ అంశాలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి తగు విధంగా న్యాయం చేయటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జంపని హనుమంతరావు, అంజనీ దేవి, కె కోటేశ్వరమ్మ, సీతారామయ్య, షేక్. మౌలాలి, టి పవనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ లీకులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి2**

మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు చోట్ల లీకులు ఏర్పడినందున తాగునీటి సరఫరాకు సంబందించి పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు వృధా కాకుండా లీకుల మరమ్మతులు చేపట్టాలని ఇటీవల మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లటం అధికారులువిజయ బ్యాంక్ సంజీవ్ నగర్ మేజర్ లీకులను చేయించడం జరిగినది.నేడు చెరువు దగ్గర ఏర్పడినటువంటి లీకులను ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది లీకుల మరమ్మతులు పూర్తి చేయడం జరిగింది చౌత్ర సెంటర్ లో ఎక్కడైతే లీకులు ఉన్నాయో ఆ లీకులను రెండు రోజుల్లో సిబ్బంది చేయడం జరుగుతుందని తెలిపారు , సంజీవ్ నగర్ విజయ బ్యాంక్ లీకులను పూర్తిచేసి ప్రస్తుతం పరిశీలనలో ఉంచటం జరిగిందనీ మట్టిని పూడ్చకుండా ఉంచారు పరిశీలన అనంతరం పూడ్చటం జరుగుతుందని ప్రజలు గమనించాలని, పట్టణంలో ఇంకా ఎక్కడైనా పైపు లైన్ లీకులు ఉంటే అధికారుల దృష్టికి కానివ్వండి లేక తన దృష్టికి కానివ్వండి తీసుకురావాలని అన్నారు, అదే విధముగా పట్టణం లోని బోర్లు ద్వారా నీటిని అందించుట గురించి కూడా శాసనసభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినారుబోర్లు మరమ్మతులు ఉన్న అవికూడా రెండు మూడు రోజుల్లో కంప్లీట్ చేస్తారు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి ఎమ్మెల్యేదృష్టికితెలియజేయవలసినదిగా కూడా పట్టణ ప్రజలకు మానవి చేశారు ఈ పర్యటనలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ వెంట పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ భవనం త్వరగా పూర్తి చేయాలి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 2**

కర్లపాలెం మండలంలో అంబేడ్కర్ భవన నిర్మాణం పేరుతో గత తెదేపా ప్రభుత్వం మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ చోర్వతో మండల కేంద్రం కర్లపాలెంలో 15 సెంట్ల స్థలం కేటాయించి రూ.15 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో రెండు గదులు ఏర్పాటు చేసి శ్లాబ్ పూర్తి చేశారు. హాలు నిర్మిం చేందుకు పునాది, పిల్లర్లు కూడా వేశారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణం పట్టించుకున్న దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దళిత ప్రజలు కోరుతున్నారు.

# కార్మిక హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యం..

### వ్యక్తుల నుంచి కాదు కార్మికుల రక్తం నుంచి పుట్టిన జెండా ఏఐటీయూసీ ఎర్రజెండా..

### పండిత్ జవహర్లాల్ నెహ్రూ,లాలా లాజపతి రాయ్ లాంటి మహానుభావులు అధ్యక్షత వహించిన కార్మిక సంఘం.

### కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పుట్టిన సంఘం.

**చీరాల,పెన్ పవర్ , మార్చ్ 02**

కార్మికుల హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యమని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. ఆదివారం చీరాల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏఐటీయూసీ నాలుగవ మహా సభ సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ సంపద సృష్టి కార్మికులతోనే సాధ్యమని కార్మికులు సృష్టించిన సంపదను ఆధిపత్య వర్గాలు దోచుకుంటున్నారని అన్నారు. సంపద సృష్టించే కార్మికులను బానిసలను చేసే విధానాలను ఏఐటియూసీ సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు. దేశంలో కార్మికులు సంఘటిత ఉద్యమాలు చేపడితినే తమ హక్కులు సాధించుకోగలరని అన్నారు. ప్రతిపక్షంలో కార్మికుల హక్కుల కోసం మాట్లాడే రాజకీయ పార్టీలు అధికారం చేపట్టిన తరువాత కార్మికుల హక్కుల ను కాలరాస్తున్నారని అన్నారు. తమ కార్యకర్తలను పనులలో పెట్టేందుకు ఎప్పటి నుంచో పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తున్నారని ఇటువంటి చర్యలను నివారించడం సంఘటిత ఉద్యమాలతోనే సాధ్యమని అన్నారు. దోపిడీ వ్యవస్థ నిర్మూలన జరగాలంటే కార్మికుల ఐక్యత అవసరమని నేటి కూటమి ప్రభుత్వం మునిసిపాలిటీలలో అప్కాస్ విధానం రద్దు చేసి 279జీ ఓ అమలు చేయాలని చూస్తుందని తక్షణమే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని అన్నారు. 1920 లో స్థాపించబడిన ఏఐటీయూసీ ఎన్నో ఉద్యమాలు చేపడితే కార్మికులకు హక్కులు వచ్చాయని నేటికీ కార్మికుల హక్కుల కోసం నిష్పక్షపాతంగా పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేటికీ ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు,అంగాన్ వాడీ కార్మికులకు,జీతాలు చెల్లించని కూటమి ప్రభుత్వం బహు బాగా పరిపాలన చేశామని చెప్పుకుంటున్నారని నేటి కార్మికులు పంజాబ్ రైతులు చేసిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను సీనియర్ కామ్రేడ్ ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబూరావు ఆవిష్కరించారు. తదనంతరం ఏఐటీయూసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటియూసీ నాలుగవ మహాసభ గౌరవ అధ్యక్షులుగా మేడ వెంకట్రావు, అధ్యక్షులుగా దేవతోటి నాగేశ్వరరావు,నియోజకవర్గ కార్యదర్శిగా బాసి పైడయ్య,ఉపాధ్యక్షులుగా గొనబోయిన బ్రహ్మయ్య, డొక్కా మాల్యాద్రి,నిద్రబింగి అప్పన్న,సహాయ కార్యదర్సులుగా చిరుమల ప్రకాష్,బత్తుల వీరమ్మ,సూరడ శాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జొన్నాదుల భారతి,కొరివి భాను ప్రకాష్,కోశాధికారి రామేశ్వరం కుమార్, కమిటీ సభ్యులు గా షేక్ షాహిన, ఝాన్సీ,ఓసిపల్లి బుతుమ్మ,లతో కూడిన 17మంది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కోటి దాసు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు జల్లి భాగ్య శ్రీధర్,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# చెరువులో .. అన్నధికారికంగా ట్రాన్స్ఫార్మర్లు

**కారంపొడి పెన్ పవర్ మార్చ్ 2**

చెరువు పోరంబోకు భూమికి.. అనధికారికంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించిన ఘటన కారంపూడి మండలం,నరమాలపాడు గ్రామంలో చోటూ చేసుకుంది. 55 ఎకరాల చెరువును కొంతమంది ఆక్రమించి ... సాగు చేసుకుంటున్నారు. సాగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి... లంచం తీసుకొని.. విద్యుత్ శాఖ అధికారులు యలాంటి పత్రాలు లేకుండా అనధికారికంగా.. ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారులకి.. చెరువు పోరంబోకు అని తెలిసి కూడా.. ట్రాన్స్ఫార్మర్లు బిగించి.. విద్యుత్ కలెక్షన్ ఇచ్చారు. నరమాలపాడు గ్రామంలో... 55 ఎకరాల పెద్ద చెరువును.. కొంతమంది.. ఆక్రమించారంటూ గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు... అక్రమదారుల వద్ద విద్యుత్ అధికారులు లంచం తీసుకొని ... ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారని గ్రామంలో ప్రజలు బహిరంగగా చర్చించుకుంటున్నారు.. గతంలో ఆ చెరువులో మూగజీవులు ద్రాహాన్ని తీర్చుకునేయని గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారు. అలాంటిది ఆ చెరువు లేకపోవడంతో.. ఎండాకాలం మూగజీవులకి దాహం తీర్చుకోవడానికి అవకాశం లేకుండా పోయే అంటూ గ్రామంలో ప్రజలు వాపోతున్నారు.. ఇప్పటికైనా... రెవిన్యూ శాఖ అధికారులు చెరువును స్వాధీనం చేసుకొని.. మూగజీవుల ద్రాహాన్ని తీర్చే విధంగా చెరువును ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# బాపట్ల పలు వార్డులు సందర్శించిన కమిషనర్ రఘునాథ్

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 2:**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమీషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. వార్డుల నందు పారిశుద్యం గురించి కార్మికులను, అధికారులను అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్యం విషయంలో అలసత్వం వద్దని సూచించారు.గృహ యజమానులు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే పారిశుధ్య కార్మికులకు అందజేయాలనీ అన్నారు.హోమ్ కంపోస్టింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్లాస్టిక్ నిషేధం పై పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహనా కల్పించాలన్నారు. దుకాణదారులు ప్లాస్టిక్ అమ్మకాలు జరుపకూడదని అన్నారు.ప్రజలు గుడ్డ సంచులను ఉపయోగించాలన్నారు.పట్టణంలో నీటి సరఫరా విషయమై కొన్ని ప్రాంతాలానందు స్వయం గా క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. రోజు వారి సరఫరా విషయంలో ఎమన్నా ఇబ్బందులు ఉన్నవో లేదో ప్రజలనే స్వయంగా అడిగి వివారాలు తెలుసుకున్నారు.జి.బి.సి. రోడ్డు నందు వాతావరణ పరిశీలిన శాల వద్ద నిన్న ఏర్పడిన లీకును,సరిచేసిన దానిని పరిశీలించారు.రాజీవ్ గాంధి కాలనీ హిందూ స్మశాన వాటిక నందు వీధి కుక్కల శస్త్ర చికిత్స ల గదిని పరిశీలించారు. త్వరిత్తగతిన పనులను పూర్తిచేయాలనీ మునిసిపల్ ఇంజనీర్ వారిని ఆదేశించారు. వారివెంట ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.





# పోలీసుల మానసిక దృఢత్వం యోగాతో సాధ్యం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 02**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారోత్సవాల్లో భాగంగా మహిళా పోలీసులు, హోంగార్డ్స్, డీపీఓ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది పోలీస్ కళ్యాణ మండపంలో యోగ, నృత్యం,డ్యాన్స్, పాటలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు మాట్లాడుతూ నిత్యం పలు రకాల విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ యోగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ కార్యక్రమంలో మనమందరం పాల్గొనడం చాలా ఆనందదాయకమన్నారు. మహిళ పోలీసులు నిత్యం ఒత్తిడితో కూడుకున్న విధులలో నిమగ్నమై ఉంటారని. ఈ మానసిక, శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం









పొందాలంటే ప్రతి రోజు యోగాను చేయడం వలన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుని కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డి ఎస్ పి కే శ్రీనివాసరావు,ఆర్ఐ సీతారామరెడ్డి, యోగా గురువు బాలు వారి సభ్యులు, ఏఆర్ ఏఎస్సైలు, ఇతర శాఖల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుక హాజరైన ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్ మార్చి 2:**

విజయవాడ లోని తాజ్ వివాంత హోటల్ లో సాంబశివరావు కుమార్తె ప్రియాంక అర్జున్ ల నిశ్చితార్థ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ తొ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

# వేటపాలెం ఎస్సై ఆధ్వర్యంలో యోగా శిక్షణ







**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 02**

పోలీసు శాఖ నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం వేటపాలెం లోని బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాలికలకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగ వత్తిళ్లను దూరం చేసి మనసును ప్రశాంతంగా ఉంచుతుందన్నారు.అలాగే దేహదారుధ్యానికి ఉపకరిస్తుందని ఆయన తెలిపారు.నిత్యం యోగాను ప్రాక్టీస్ చేయాలన్నారు.

# శ్రీరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోల మార్చి 02**

ఒంగోలు గుంటూరు రోడ్డు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రంగా రాయుడు చెరువు వాకర్స్ క్లబ్ సహకారంతో ఆదివారం రంగా రాయుడు చెరువు కట్ట మీద ఉదయం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు జరిగిన ఈ మెగా వైద్య శిబిరంలో అన్ని రంగాల ప్రజలు సుమారు 320 మంది ఉత్సాహంగా పాల్గొని తమ ఆరోగ్య సంరక్షణ కోసం వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో సుమారు 300 మంది బీపీ, బరువు, పల్స్, రక్తంలో ఆక్సిజన్ శాతం లాంటి పరీక్షలు, 220 మంది షుగర్ పరీక్షలు,150 మంది ఎముకల పటుత్వ పరీక్ష ,70 మంది హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో వాకర్స్ తో ప్రజలు పాల్గొని తమ ఆరోగ్యం పట్ల తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొని తమ సంతోషాన్ని, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ చాపల వంశీ కృష్ణ ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల కోరిక మేరకు రంగా రాయుడు చెరువు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం ఆరు గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు క్యాంపు నిర్వాహకులుడాక్టర్ చాపల వంశీ కృష్ణ తెలిపారు. సలహాలు, సందేహాల కోసం శ్రీరామ్ హాస్పిటల్ 24/7 హెల్ప్ లైన్ నంబర్ 8184 82 82 82 నందు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ హాస్పిటల్ వైద్యులు ప్రముఖ ఎముకలు, నరాలు, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ అరుణ కుమారి, శ్యామ్ కుమార్, గోపి, నాగరాజు, వర్మగ్రాండ్ రెస్టారెంట్ అధినేత వల్లభుని రంగా రావు, పిన్ని శ్రీనివాస రావు, రంగా రాయుడు చెరువు వాకర్స్ క్లబ్ సెక్రటరీ దేసు కాశీ విశ్వనాథ్, క్లబ్ సభ్యులు కోటి రెడ్డి, సముద్రాల సుబ్రహ్మణ్యం, వెంకట్ రావు, నారాయణ, కృష్ణ మూర్తి, మారెళ్ల సుబ్బా రావు, మంగళగిరి నరసింహా రావు, వాసవి క్లబ్ గవర్నర్ నేరేళ్ళ శ్రీనివాస రావు, రంగ నాథ్, సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మార్చి 2**

విద్యార్థి దశలోనే బాలికా, మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాది మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం స్థానిక సమీకృత బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేకమైన కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్షా, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కన్నీరు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, మహిళలు, యువతులు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కలిగించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని, బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా 0-18 సంవత్సరాల లోపు బాలికలందరు చదువుకోవాలని పిసి పల్లి మండల విద్యాధికారి సంజీవ్ అన్నారు. లింగవివక్షతపై అవగాహన కలిగించారు. ఈసందర్భంగా గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక దాడులు అక్రమ రవాణా, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు నిషేధం అలాగే మహిళా హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, పోలీస్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 హెల్ప్ లైన్ నెంబర్ల గురించి వివరించారు. అనంతరం బాలికల ఆత్మ రక్షణ కొరకు కరాటే మాస్టర్ రాజేష్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలలో విద్య మిధ్యగా మారింది



## రాష్ట్రంలోని 18 యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న 3500 పోస్టుల ను వెంటనే! భర్తీ చేయాలి

## చదువు చెప్పే ఆచార్యులు లేక విద్యార్థులు చదువులు సాగేదెలా? -ఏపీసిసి అధికార ప్రతినిధి షేక్ సైదా

**బ్యూరో పెన్ పవర్ ప్రకాశం మార్చి 2:**

యూనివర్సిటీల లో విద్య మిధ్య గా మారిందని,ఉన్నత విద్యకు ప్రభుత్వ పాలకులు మంగళం పాడారని ఏపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పేరు కస్తూరి వారు, ఇంటి నిండా గబ్బిలాల వాసన.అన్న చందంగా గతంలో పేరుగాంచిన యూనివర్సిటీల పనితీరు ఉందని, రాష్ట్రంలోని 18 యూనివర్సిటీల లో 76 శాతం పోస్టులు ఖాళీ గా ఉన్నాయని వాటి వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 18 యూనివర్సిటీలో 4,330 పోస్టులు ఉండగా కేవలం 1,048 మందే! పర్మినెంట్ఉద్యోగులు ఉన్నారని ,శాశ్వత నియమకాలు లేక ఒప్పంద ,పార్ట్ టైం వారితోనే నెట్టు కొస్తున్నాయని,రాష్ట్రంలో పలు యూనివర్సిటీ ల లో ఆచార్యులు లేక విద్యార్థుల వికట్లు పడుతు న్నారని సైదా తీవ్రంగావిమర్శించారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వందేళ్ల చరిత్ర గల ఆంధ్ర వర్సిటీలో 531. పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ రాష్ట్రం లోని పలు యూనివర్సిటీ ల లో వందలాది పోస్టులు ఖాళీ అయ్యాయని, పాఠాలు చెప్పే,! ఆచార్యులు లేరు. చదువు కోవడమే విద్యార్థుల విధిగా మారిందని ఆయన అన్నారు. ఇటీవల 10 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ ను నియమిస్తే. ఒక్క యూనివర్సిటీ కి కూడా ముస్లిం మైనార్టీ వర్గాల నుంచి, వైస్ ఛాన్సలర్ గా నియ మించ క పోవడం ఏ సామాజిక న్యాయ అని ఆయన ప్రశ్నించారు. హాస్టల్లో సౌకర్యాలు మృగ్యం, తరచూ భోజనా ల్లో పురుగులు. బల్లులు దర్శనమిస్తున్నాయని అప్పుడప్పుడు ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారని, బాలికల వసతి గృహాల్లో సౌకర్యాలు మృగ్యం అయ్యాయని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల లోని అన్ని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని. హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,విద్యార్థులకుపౌష్టికాహారంఅందించాల ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com